## లేగదూడపై చిరుత పులి దాడి



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారి

**దౌల్తాబాద్,డిసెంబర్ 25,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని చల్లాపూర్ గ్రామంలో లేగదూడపై చిరుతపులి దాడిచేసి లేగదూడను చంపిన ఘటన బుదవారం రోజు తెల్లవారుజమున చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చల్లాపూర్ గ్రామానికి చెందిన కోలుముల సాయప్ప రోజులాగే మంగళవారంరోజు రాత్రి తన పొలం దగ్గర పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు.తిరిగి బుదవారం రోజు తెల్లవారుజామున తన పొలానికి వెల్లి చూడగా.. చిరుత పులి లేగదూడను లాక్కెళ్ళి చంపేసిందని రైతు సాయప్ప ఆవేదన వ్యక్తంచేశాడు.దీంతో గ్రామస్తులు పారెస్ట్ అధికారులకు సమా చారం ఇవ్వగా సంఘటన స్థలానికి పారెస్ట్ అధికారులకు వచ్చి పులి ఆనవాల్లను గుర్తించి,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



కలపను ఫారెస్టు అధికారులకు అప్పగించిన ఎస్సై అబ్దుల్ గఫార్

**కోట్‌పల్లి,డిసెంబరు 25,ప్రభాతవార్త;** అక్రమంగా కలప తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకోని ఫారెస్టు అధికారులకు అప్పంచిన సంఘటన కోట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని బుధవారం నాడు చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. నాగసాన్‌పల్లి గ్రామ సమీపంలో అక్రమంగా మర్పల్లి మండల పరిధిలోని కల్కొండ గ్రామానికి చెందిన ఖలీల్, ట్రాక్టర్ టీఎస్34సి4619, గల ట్రాక్టర్‌లో అక్రమంగా కలపను సూమారు 15, క్వింటాలు కోట్‌పల్లి నుండి తాండూర్ వైపు తరలిస్తుండగా స్థానిక ఎస్సై అబ్దుల్ గఫార్ మధ్యాహ్నం 1, గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తుండగా పట్టుబడటంతో వెంటనే ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించడం జరిగిందని ఎస్సై అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు,

# చరిత్రలో డిసెంబర్‌కు గొప్ప విశేషం

**ఏసు పుట్టుక..రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ..అధినేత్రి జన్మదినం డిసెంబర్ నెలలోనే.. : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**



క్రిస్మస్ కేక్ ను కట్ చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ఏసు క్రీస్తు పుట్టింది..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలైంది..కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ నెలలోనే అని. అందుకే డిసెంబర్ నెల ప్రత్యేక విశేషాన్ని సంతరించుకుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని మెథడిక్ చర్చీ, జనరేషన్ ఫర్ క్రైస్ట్ చర్చీ, ఇమ్మానియల్ ఎజీ చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ ను ఆయన కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రసాద్‌కుమార్ రాకను పురస్కరించుకుని చర్చీ ఫాదర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేసి స్పీకర్‌ను ఆశీర్వదించారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ఏసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినాన్ని క్రిస్మస్ పండుగగా జరుపుకొంటారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకొనే పండుగ క్రిస్మస్ అని, భారతదేశం భిన్న మతాలు, కులాల సమూహాం అని, మన ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను గౌరవించడం మానవత్వమని అన్నారు. అందరం కలిసి మెలిసి జీవించి, ఒకరి కష్ట సుఖాలలో మరొకరు పాలుపంచుకోవాలని సూచించారు. ప్రేమను పంచమని ఏసుక్రీస్తు మానవాళికి భోదించారని, బైబిల్ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందిస్తుందని అన్నారు. దేవుడు కరుణామయుడు, దయార్ద్ర హృదయుడని, పాపాలు చేసిన వారిని క్షమించి, వారు మంచి మార్గంలో పయనించడానికి మార్గం చూపుతారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ మిషనరీలు వందల సంవత్సరాలుగా విద్యను, వైద్యాన్ని సేవా భావంతో అందిస్తున్నాయని గుర్తు చేశారు. తాను కూడా మిషనరీ స్కూల్లో చదువుకున్నానని, క్రిస్టియన్ కాన్వెంట్ స్కూళ్లలో టీచర్లు విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా ప్రేమిస్తారని అన్నారు. అక్కడ చదివిన విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను అధికారికంగా జరుపుతున్నదని, ప్రభుత్వం క్రిస్టియన్ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో క్రిస్టి యన్ లను భాగస్వామ్యం చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందే విదంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాజకీయంగా దేశంలో క్లిష్టమైన పరిస్థితులు ఉన్నాయని, మనకు మేలు చేసే వారు ఎవరనేది ఆలోచన చేసి వారికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుర్లపల్లి మంజుల, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, నాయకులు చిగుర్లపల్లి రమేశ్‌కుమార్, జాఫర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విష్ణువర్థన్ రెడ్డికి సన్మానిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

## రాజకీయాలకు అతీతంగా మెలగాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి**

**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** రాజకీయ పార్టీలు ఎన్నో ఉంటాయని, ఎన్నికలు కూడా వస్తూ ఉంటాయి.. పోతూ ఉంటాయని కానీ అందరు కలిసి మెలిసి ఐక్యమత్యంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక రెడ్డి సంఘం భవనంలో రెడ్డి సంఘం అద్యక్షుడు మదన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి, శ్రీవర్థన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నేత విష్ణువర్థన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి ఐక్యత గురించి ఎన్నో రోజులగా సంఘం అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. మనం కలిసి కట్టుగా ఉంటేనే ముందుకు సాగుతామని, గ్రామాల్లో కూడా సంఘాన్ని పరిచయం చేయాలన్నారు. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి కాబటిని పట్టించుకోకుండా ముందుకుసాగాలని అన్నారు. గ్రామాల్లో కూడా కమిటీలు వేసుకునే విధంగా ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, వెం కట్‌రాంరెడ్డి, మంజుల రెడ్డి, సులోచన రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, లట్టుపల్లి మోహన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, అరుంధతి రెడ్డి, జనార్థన్ రెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గంల నాయకులు పాల్గొన్నారు.

## మానవతా విలువల ప్రబోధకుడు ఏసుక్రీస్తు

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి**



ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కొత్తూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు బోధనలు శాంతి,ప్రేమకు ఆచరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొత్తూర్ మున్సిపాలిటీలోని ఫాతిమాపూర్ చర్చిలలో ఫాదర్ సైమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రేమ, దయ, శాంతి, స్వేచ్ఛ మార్గాలను చూపుతూ తన బోధనల ద్వారా మానవాళికి తెలియజేసిన దేవుడు ఏసుక్రీస్తు అని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు చర్చీ కౌన్సిల్ దిలీప్‌రెడ్డి తన నివాసంలో క్రిస్మస్ కేక్‌కట్ చేసి అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జండగూడెం సుదర్శన్‌గౌడ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, దేవేందర్‌యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవి, మున్సిపల్ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, సోమ్లానాయక్, మెండే కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీలు జగన్మోహన్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ దయానంద్‌గుప్తా, కర్రోళ్ల సురేందర్, వన్నాడ శివశంకర్‌గౌడ్, చింతసాయి తేజశ్వర్, ఎర్రోళ్ల జగన్, గూడూర్ సిద్దుగౌడ్, బాల్‌శివరెడ్డి, బాల్‌రెడ్డి, విశాల్, గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బ్యాగరి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు అల్బిన్‌రెడ్డి, శివచారి, మధుసూదన్‌రావు, రమేష్, బాలయ్యయాదవ్, సిటీ కేబుల్ వెంకటేష్, మల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, లౌర్దురెడ్డి, ఆరోగ్యరెడ్డి, శాంసన్‌రెడ్డి, బాల్‌శివరెడ్డి, బాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మతీయ్స్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, చిన్నప్పరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తాండూరులో క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. లోకరక్షకుడు, కరుణామయుడు ఏసుక్రీస్తు జన్మదిన క్రిస్మస్ వేడుకల సందర్భంగా తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు చర్చిలు క్రైస్తవులతో కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని మార్వాడిబజార్‌లోని మెథడిస్టు సెంట్రల్ చర్చి, సేయింట్ మార్క్స్ పాఠశాల ఆవరణలో, వాల్మీకి నగర్ ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక అలంకరణలు చేశారు. క్రిస్మస్ సందర్బంగా క్రైస్తవులు పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్బంగా మత పెద్దలు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఆలాగే సామూహికంగా భక్తి గీతాలను ఆలపించారు. ప్రార్థన మందిరాల్లో ప్రత్యేకంగా క్రిస్మస్ ట్రీలను అలంకరించారు. ఏసు జననం, పశువుల పాక, మేరీ మాతా విగ్రహాలు ఏర్పాటు చేశారు. క్రైస్తవులు క్రిస్‌మస్‌ట్రీకి ఎంతో ప్రాధాన్యతనిస్తారు. చర్చిలతో పాటు ఇళ్లలో కూడ క్రిస్‌మస్‌ట్రీలకు నక్షత్రాలు, బెలూన్లు, విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. పట్టణంలో సందడి చేస్తు స్నేహితులు, బందువుల ఇళ్లకు వెళ్లి బహుమతులు, కేకులను ఆందచేశారు. మరోవైపు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోమార్‌రెడ్డిలు వేరు వేరుగా క్రిస్మస్ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తాండూరు పట్టణ శివారులోని రాజీవ్ గృహాకల్ప కాలనీలోని నజరేతు చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో చీఫ్ విఫ్ మహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో భాగంగా చర్చి ఫాస్టర్లు మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా కేక్‌ను కట్‌చేయించి సంబురాలు జరుపుకొన్నారు. అదేవిదంగా తాండూరు పట్టణంతో పాటు మండల పరిధిలోని పలు చర్చిలలో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నారేగూడలో మార్మోగిన శివసత్తులు

**బోనమెత్తున జోగిని శ్యామల**



ఎమ్మెల్యేతో యాదయ్యతో కలిసి ఉత్సవాల్లో పాల్గోన్న జోగిని శ్యామల

**నవాబుపేట డిసెంబర్ 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారేగూడలో మూడురోజులుగా నిర్వహిస్తున్న గ్రామదేవతల ఉత్సవాల్లో భాగంగా బుధవారం ముగింపు కార్యక్రమాన్ని అంరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటీ మదుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ జోగిని శ్యామల ఉత్సవభోనం ఎత్తారు. దీంతో అదాంతం శివసత్తులతో డప్పుల దరువులతో గ్రామం దద్దరిల్లింది. కిక్కిరిసిన భక్తుల హోరు మద్య సాగిన భోనాల ఊరేగింపు కన్నుల పండగగా సాగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవతల ఆశీర్వదంలో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించిన నిర్వహకులను ఆయన అభినంధించారు. సమీష్టిగా నిర్వహించే ఉత్సవాలతో ఐక్యత ఏర్పడుతోందని ఆయన చెప్పారు. ఇదేస్ఫూర్తితో ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహిచడానికీ ఎస్ఐ అరుణ్‌రుమార్ ప్రత్యేక శ్రద్ధతో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యావేక్షణ చేశారు. ఈ కార్యక్రంలో మాజీ సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, పర్మయ్య, మాజీ ఉపసర్పంచ్ శేఖర్‌రెడ్డి, నాయకులు భాప్కర్, శివరాజు, రాజు, సంజీవయ్య, ఆయా గ్రామాల నాయకులు. భక్తులు పాల్గోన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పట్నంకు ఘన స్వాగతం



జైలు నుండి విడుదలై మొదటిసారి బొంరాస్‌పేట్‌కు వస్తుండగా హారతులతో స్వాగతం పలుకుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు

**బొంరాస్‌పేట్,డిసెంబర్25,ప్రభాతవార్త :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రేడ్డికి బొంరాస్‌పేట్ మండలం బురిత్రాండ చెక్‌పోస్టు దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గోని ఘన స్వాగతం పలికారు.జైలు నుండి విడుదల అయిన తర్వాత మొదటిసారి బొంరాస్‌పేట్ మండలంకు వస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువ,పూలదండలతో సన్మానం, గిరిజన మహిళాలు బొట్టుపెట్టి హరతి ఇచ్చి టపాకాయలు కాలుస్తూ మాజీ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.చెక్‌పోస్టు దగ్గర ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా పార్టీ,తాను ఉంటానని ఎవ్వరు కూడా అధైర్యపడరాదని భరోస కల్పించారు.గత నెలలో లగచర్లలో అధికారులపై దాడిఘటన కేసులో ఎ1 నిందితునిగా ఉన్న అయనకు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో కోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి బుధవారం రోజు బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాల్సి ఉండడంతో అందుకు అక్కడ హాజరుకావడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి,చాంద్‌పాష,మాజీ ప్రజాప్రతినిధులు విష్ణువర్ధన్‌రెడ్డి, కోట్ల మహిపాల్,నారాయణరెడ్డి,సుదర్శన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, తిరుపతయ్య, రవిగౌడ్,మహేందర్,నరసింహనాయక్,తదితరులు పాల్గోన్నారు.

## మోత్కూపల్లి, సురంగల్‌లో ఘనంగా క్రిస్మస్



**మొయినాబాద్ డిసెంబర్, 25, ప్రభాతవార్త :** మానవాళి రక్షణ కోరకే యేసుక్రీస్తు ప్రభువు, ఈ లోకానికి మానవరూపం దాల్చాడని, పాస్టర్ వేణు, మోత్కూపల్లి చర్చ్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా వాక్యాపోదేశం చేశారు, మోత్కూపల్లి క్రిస్మస్ వేడుకల్లో మాజి సర్పంచ్ రత్నం, ఫిరంగి భాస్కర్, ఫిరంగి మహేశ్వరి, విజయవాని, పిరంగి రామచెంద్రయ్య, తదితరులు పాల్గోని యేసుక్రీస్తు పుట్టిన రోజుగా కేక్ కట్‌చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ క్రీస్తును నమ్మడమంటే ఆయన చెప్పిన భోదనలను, ఆయన చెప్పిన మార్గమును తూచా తప్పకుండా పాంటించాలన్నారు, ఆదియందు దేవుడు మనిషి మట్టితో సృజించి, వాని నాసిక రంధ్రాల్లో స్వయంగా ఆయనే ఊపిరి ఇచ్చాడని గుర్తుచేశారు, మానవుని చేయడం దేవుడు ఎంతో సంతోషించాడు, మానవుడు తరాలు కాలాలు మారుతున్నట్లు ఆయన సృజించిన మనిషి స్వార్ధంగా దేవునికి దూరమయ్యాడని, మానవాళి క్షమించరాని తప్పిదములుచేసిందని, వారి పాపాములకు ప్రాయచితంగా ఏ బళి రూపుమాపలేదని, దేవుడు ఎంతో ఇష్టపడి సృష్టించుకున్న నరుడు నరక మార్గాన్ని అలవుటుగా చేసుకొని తన ఇష్టానుసారంగా భూమిపై జీవిస్తుండడంతో ఆ దేవాది దేవుడే తనే స్వయంగా మానవ రూనపాన్ని ధరించి, బెత్లహేము అను గ్రామంలో మరియమ్మ గర్భమున దరింపబడి ఆమేకు పుట్టెనని, తను పుట్టుక నుండి, సిలువపై మరణమువరకు ఆయన వచ్చిన పినినిమిత్తమే, ఆయన ప్రజలకు సువార్త భోదనలు, అద్భుత కార్యాములు, చేసి, మానవాళి పాపాముల కోరకు మరణించి తిరిగి మూడవ దినమున లేచి ఆయన పరలోకానికి వెల్లడాని గుర్తుచేశారు, మండలంలోని సురంగల్ గ్రామంలోని అబ్రహమ్ వల్లభదాస్ మెమోరియల్ మోథోడిస్ట్ సంఘంలో క్రిస్తు జన్మదిన సందర్భంగా సంబరాలు అంబరానంటాయి, పాస్టర్ డ్యానిదర్మరాజ్ వాక్యోపదేశం చేస్తు, క్రీస్తును ఎరిగినవారు, క్రిస్మస్ పండుగమాత్రమే చేయడం కాదని, వారు నిజమైన దేవుని ఎరిగి పూర్తిగా ఆయన యందు విశ్వసించి, నమ్మి భాప్తీసము పోంది, సండే స్కూల్ పిల్లలు క్రిస్మస్ వేడుకల సందర్భంగా నృత్యాలు, నాటికల ద్వార క్రీస్తు యోక్క జన్మదినాన్ని, ప్రదర్శించారు, ఈ సందర్భంగా సంఘ పెద్దలు క్రిస్మస్ కేక్ కట్‌చేసే కార్యాక్రమంలో వినోద్, రామగళ్ల కిష్టయ్య, కర్రోళ్ల సామయ్య, నమిలిగారి గోపాల్, రామగళ్ల జంగయ్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు,



## సద్భావనకు చిహ్నాం క్రిస్మస్

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ఎమ్మెల్యే శంకర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న క్రైస్తవ సోదరులు

**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** మానవజాతి కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏటా చేసుకునే క్రిస్మస్ పండగ సద్భావనకు చిహ్నమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా షాద్‌నగర్ నియోకవర్గంలోని కొత్తూరు మండలంలో గల రెడ్డిపాలెం, ఫాతిమాపూర్, తదితర గ్రామాల్లోని క్రైస్తవ సోదరులతో కలిసి ఆయా చర్చిల్లో ప్రార్థనలు చేశారు. అదేవిధంగా షాద్‌నగర్ పట్టణంలోని వివిధ చర్చిలలో క్రిస్మస్ ప్రార్థనలకు ఎమ్మెల్యే శంకర్ పాటు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను పాస్టర్స్ ఆశీర్వదించారు. దేవుడి యొక్క ఆశీస్సులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే శంకర్, తదితరులకు ఎల్లవేళలా ఉంటాయని ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ క్రిస్మస్ ప్రాముఖ్య గురించి వివరించారు. క్రిస్మస్ క్రైస్తవులకు ఎంతో పవిత్రమైన రోజని, యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈ పండగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. యేసు బోధనలు, ఆయన చూపిన ప్రేమ, మానవజాతి కోసం ఆయన చేసి త్యాగాలను స్మరించుకుంటారని, క్రిస్మస్ అనేది విశ్వాసం, సంతోషం, సద్భావనకు చిహ్నాం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విర్నాళ చిట్టిని గురు స్వామికి అందజేస్తున్న సుధాకర్‌రెడ్డి తనయుడు కర్ణాకర్ రెడ్డి

## దేవాలయ నిర్మాణానికి 30 సంచుల సిమెంట్ విరాళం

**నందిగామ డిసెంబర్ 25 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్పస్వామిదేవాలయం నిర్మాణ పనులకు చంద్రాయన్ గూడ గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి కుమారుడు కరుణాకర్ రెడ్డి లు బుధవారం గురుస్వామి శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ సమక్షంలో రూ.10,350వేలు విలువచేసే 30 సంచుల అల్ట్రాటెక్ సిమెంటును ప్రకటించారు. హరిహర పుత్రుడు అయ్యప్ప దేవాలయ నిర్మాణ పనులకు తన వంతు ఉడుత భక్తిగా సహాయం అందజేసే భాగ్యం రావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న, గురుస్వాములు బి లక్ష్మయ్య యాదవ్, బి సుదర్శన్ గౌడ్, హరి జీవన్, బి జంగయ్య గౌడ్, ఎదిరే శ్రీకాంత్, తుమ్మల నర్సింలు యాదవ్, తుప్పర రవి తదితరులున్నారు.

## ఎమ్మెల్యే గారూ... కనికరించండి

### మాతాండను గ్రామపంచాయతీ చేయండి



ఎమ్మెల్యేకు వినతిపత్రంసమర్పిస్తున్న బండ కుంటతండ గిరిజనులు

**నందిగామ డిసెంబర్ 25 ప్రభాత వార్త** ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా తలరాతలు మారడం లేదని పెద్దకుంటతండ, బండ కుంటతండ, చిన్నకుంట తండాల గిరిజనులు బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మొరపెట్టుకున్నారు. మా తాండాలలో మొత్తం 700 జనాభా కలిగి, 350 కి పైగా ఓట్లు కలిగి ఉన్నామని చెప్పా రు. నందిగామ గ్రామ పంచాయతీకి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మా తండాల నుండి నందిగామకు వెళ్లాలంటే బైపాస్ జాతీయ రహదారిని, మధ్యలోరైల్వే ట్రాక్ ను, పాత జాతీయ రహదారిని దాటి దాటవలసి వస్తుందని, గతంలో ఎన్నో మార్లు రోడ్డు దాటుతూ ప్రమాదాల గురై మృతి చెందిన వారు ఎంతోమంది ఉన్నారని గోడు వెల్లబోసుకున్నారు. గ్రామ పంచాయతీగా అవతరిస్తే మా తాండాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కలుగుతాయని వాపోయారు. మూడు తండాలను కలిపి గ్రామపంచాయతీ చేయాల ని వేడుకుంటూ ఎమ్మెల్యేకువినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కోర్ర శ్రీనునాయక్, గోపాల్ నాయక్, లింగం, గోబా, శంకర్,గోవింద్, సోమ్లా, సామ్య,పిరియ,సిద్దు, వినేష్,రాజు, గోపి,నరేష్,వి పిరియ,మోహన్‌ఉన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం 2025 క్యాలేండర్‌ను బుధవారం ఆవిష్కరణ చేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి రమేష్ అధ్యక్షతన క్యాలేండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత కొరకు సంఘ సభ్యులు కృషి చేయాలని అన్నారు.ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి దర్న బోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆవాల కార్తీక్, చెంచల వెంక టేశ్, సంయుక్త కార్యదర్శులు నల్లవల్లి ఆనంద్, డి. ఆనంద్‌లు, సలహాదారులు జావాజీ బిక్షపతి, పసులాది కుమార్, నల్లవెల్లి శేఖర్, ఎన్. గణపతి, కార్యవర్గ సభ్యులు దర్నబోయిన రాజశేఖర్, కీర్తి రమే శ్, డి.మహాలింగం, గుమ్మడి వినోద్, గువ్వ రాజు, ఉడుత సుధాకర్, నల్లవెల్లి మురళి, నక్కలగంటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం



కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

**యాచారం,డిసెంబర్ 25, ప్రభాతవార్త** కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబెడ్కర్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యాచారం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై దిష్టి బొమ్మని దగ్ధం చేసి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. యాచారం మండల పరిధిలో ని వివిధ గ్రామాల నుండి మాల కులస్తులు మాల ఐక్య వేదిక కన్వీనర్ లక్కమల్ల మారయ్య, అనుమండ్ల కృష్ణ, గాలెంక రాములు, ఈగల రాములు, డా చిక్కుడు గుండాలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, యాచారం మండలం మాల ఐక్యవేదిక నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులు మండలి గోపాల్, కార్యదర్శి కృష్ణ, మండల కమిటీ సభ్యులుగా పిఏసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప , భూపతి సువర్ణ, పిఏసిఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ, నాగటి లక్ష్మణ్, జై భీం యూత్ అధ్యక్షులు మరాఠి వివేక్ పాల్గొన్నారు.

## శంషాబాద్ యంయం ఆర్ గార్డెన్స్ లో మన్నా చర్చ్ గ్రాండ్ చర్చి వేడుకలు



**శంషాబాద్. డిసెంబర్ 25. ప్రభాతవార్త** మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగ నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలను శంషాబాద్ పట్టణంలోని యం యం ఆర్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి యేసు క్రీస్తుని ఆరాధించారు. రెవ ఏలియా బాబు జల్లి సంఘ కాపరి, యేసు ప్రభువు మానవునిగా ఈ లోకానికి రావటానికి గల కారణం వివరించారు , లోకరక్షకుని వెంబడించమని బోధించారు. చిన్న పిల్లల కొరియోగ్రఫీ ఎంతో ప్రజలను ఆకట్టుకునగా సహోదరుడు రాజీవ్, సహోదరి స్పందన, సహోదరి మాధవి చర్చి క్వయర్ తో కలసి ఆరాధనలో నడిపించారు, సహో జోసెఫ్ రత్నాకర్ కార్యక్రమును నడిపించగా, డా బెర్నార్డ్, సహో జాన్, జాయ్సన్, స్టెల్లా శుభాలు తెలియజేశారు. చిన్న పిల్లలకు సర్టిఫికెట్స్ అందించుటలో సహోదరి పూర్ణిమ, మనీష, కీర్తి గార్లు ఎంతో అద్భుతముగా నడిపించారు.

## భూమిని కబ్జా చేస్తున్నాడు

### మాకు న్యాయం చేసి భూమిని ఇప్పించడంటూ వేడుకోలు

**తలకొండపల్లి,డిసెంబర్ 25, ప్రభాతవార్త ;** మా యొక్క వారస్వతభూమిని మాకు తెలియకుండా మా భూమిని కబ్జాచేస్తున్నాడని అతని నుంచి కాపాడి మా భూమి ని మాకు ఇప్పించాలని తావుదోజు రమేష్ ,తౌడోజు రాఘవచారిలు ఆరోపించారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రములో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తౌడోజు రమేష్ , తవ్డోజు రాఘవాచార్యులకు చెందిన భూమిని అదే గ్రామానికి చెందిన తమకు దాయాదులైన మాజీ సర్పంచ్ శ్రీనివాసాచారి అనే వ్యక్తి తమకు చెందిన సొంత భూమిని అతని స్వాధీనంలోకి తీసుకొని ఇతరులకు



కబ్జాకు గురైన భూమి పత్రాలు చూపిస్తున్న బాధితులు

అమ్మి మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విలేకరుల సమావేశంలో చెప్పుకొని బాధితులు వాపోయారు. మాకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, సీఎం ఛాంబర్ లోని రెవెన్యూ మినిస్టర్ ఛాంబర్ లో అధికారులకు, సీసీఎల్ఏ ల్యాండ్ రికార్డు అధికారులకు, స్థానిక ఆర్డీవో ,ఎమ్మార్వో, పోలీస్ ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదులు చేసిన న్యాయం జరగడంలేదని బాధితులు లబోదిబోమంటున్నారు. రాంపూర్ గ్రామ శివారులోని 295,317,321,323,328,330,365, 367,371,376 సర్వే నెంబర్లలో సుమారు 16 ఎకరాల భూమిలో ముగ్గురికి సమాన భాగాలు చేసుకున్నప్పటికీ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మా యొక్క భూమిని ఇతరులకు కాడిలు పాతి అమ్మి వేస్తూ మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా 320 సర్వే నెంబర్ లోని ఔస లోని బొంద అనే పోరంబోకు భూమిని సైతం తన కుటుంబ సభ్యుల పేరు మీదికి మార్చారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## ధ్యాన సంద్రమైన కైలాసపురి పత్రీజీ శక్తిస్థల్



ధ్యాన వేడుకల్లో మాట్లాడుతున్న పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్

**కడ్తాల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

ధ్యానంతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని, మానసిక ఒత్తిడి దూరమవు తుందని పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, పరిమళ పత్రీజీ అన్నారు. బుదవారం పత్రీజీ ధ్యాన యాగం వేడుకల్లో భాగంగా 5వ రోజు ఉదయం 5 గంటల నుంచి 8 : 30, నిమిషాల వరకు సంగీత ధ్యానం, పత్రీజీ విడియో సందేశం, సంగీత వేణునాథ ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. పత్రీజీ ధ్యాన యాగం వేడుకలకు క్రిస్టమస్ పండుగ కావడంతో పిరమిడ్, పత్రీజీ శక్తిస్థల్ ప్రాంతం సందడి మారింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం మన ఇంటి నుండి మొదలవ్వాలి, చిన్నపిల్లలకు చిన్నప్పుడే ఆత్మ విద్య తల్లిదండ్రులు నేర్పాలని వారు అన్నారు.రోజుకు ఒక గంట ధ్యానం చేసిన వ్యక్తి ఆరోగ్యంగా జీవించవచ్చని వారు పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, విద్య తెలిసిన వారు జీవితాం తం ఎలాంటి వత్తిడి లేకుండా జీవిస్తారని వారు అన్నారు. ధ్యానం చేసే వారికి ఎటువంటి కష్టాలు, రోగాలు ధరి చేరవన్నారు. యోగా సాధన వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వారు అన్నారు.అంతకు ముందు కార్యక్రమాల్లో భాగంగా సంగీతం, నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్ గోపాల్ హనుమంతరాజ్ రాంబాబు, దామోదర్, సాంబశివరావు, నిర్మలా దేవి, లక్ష్మి, మాధవి, బాలకృష్ణ, పిరమిడ్ మాస్టర్స్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## రన్నింగ్‌లో సత్తా చాటిన గురుకుల విద్యార్థి

**కొడంగల్,డిసెంబర్ 25ప్రభాతవార్త**

రన్నింగ్ రేస్‌లో కొడంగల్ మైనార్టీ వెలే ఫర్ గురుకుల పాఠశాల విద్యార్థి అబ్దుల్ వాహెబ్ సత్తాచాటాడు.100,200 మీటర్ల పరుగు పందెం పోటీల్లో వికారాబాద్ జిల్లాలో మొదటి స్థానం సాధించాడు.హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు.వికారాబాద్ మున్సిపల్ చైర్మేన్ మంజుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.కార్యక్రమంలో పీఈటీ అరుణ్‌కుమార్ ఉన్నారు.

## సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంది : శ్రీనివాస్

**కేశంపేట డిసెంబర్ 25 ప్రభాతవార్త** అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు బీజేవైఎం మండల అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్ అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయతి సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు శ్రీనివాస్ తెలిపారు.



ఈ శిబిరంలో ఉచితంగా బిపి,షుగర్ కీళ్లనొప్పులు, మోకాళ్ళ నొప్పులు తదితర అనారోగ్య సమస్యలు ఉన్న వారికి పరీక్షలు చేయించడం జరిగిందని ఈ ఉచిత వైద్య శిబిరానికి 300 మంది వివిధ రకాల అనారోగ్యశమస్యల తో బాధపడుతున్న వారు తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారని వారి ఆరోగ్యా పరిస్థితిని బట్టి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చామని శ్రీనివాస్ తెలిపారు తట్టేపల్లి నరసింహ, చుక్క రాజు, పుట్నాల శ్రీను, దాన గళ్ళ మహేష్, పులి శ్రీకాంత్, బాలు, రాఘవేం దర్, చరణ్, వెంకటేష్,కార్తీక్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## మాసయ్య కుటుంబానికి అండగా టిఆర్ఎస్



బియ్యం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**మాడుగుల డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మండలం లోని కలకొండ గ్రామానికి చెందిన వంగూరు మాసయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఈ సందర్భంగా కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తూ తన సహాయకంగా 50 కిలోల బియ్యం ఇవ్వడం అంద జేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరెంట్ల మల్లేష్, బంగారు మల్లేష్, చింతపల్లి బక్కయ్య,ఎండీ జహంగీర్, పల్లె నరేష్, పులి మణికంఠ,కలకొండ శ్రీశైలం, కలకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మత విద్వేషాలు రెచ్చగొట్టే వారితో దూరంగా ఉండాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు



క్రిస్టమస్ సందర్భంగా చిన్నారులకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే వారితో జాగ్రత్తగా ఉండాలని, స్వేచ్ఛ, సమానత్వం కల్పించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద గల సోలీపూర్ చర్చి వద్ద జరిగిన క్రిస్టమస్ వేడుకలకు ఎమ్మెల్యే శంకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని కులాలకు, మతాలకు సమాన స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాన్ని కల్పించిన రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా కొందరు మన ఛాందసవాదులు కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే హితబోధ చేశారు. సమాజంలో అన్ని వర్గాలను సమానంగా చూసిన యేసుక్రీస్తు లోక రక్షకుడని ఎమ్మెల్యే ఉదహరించారు. పాప పరిహారార్థమై యేసు క్రీస్తు భూలోకానికి వచ్చాడని, క్రీస్తు జన్మదినం సందర్భంగా జరుపుకునే క్రిస్మస్ పండగ అందరికీ ఆదర్శమని అన్నారను. క్రిస్మస్ అనే మాటకు క్రీస్తును ఆరాధించుట అని అర్థం అన్నారు. ఆ ఆరాధన హృదయాంతరాళాల నుంచి పెల్లుబకాలి.. జగతి పరమార్థాన్ని గ్రహించి బతకాలన్నా, నిజమైన ఆనందాన్ని మదిలో నింపుకోవాలన్నా ఘనుడైన దేవున్ని ఆరాధించాలన్నారు. సర్వ శక్తిమంతుడు, సర్వేశ్వరుడు, ఆది సంభూతుడు, అత్యున్నతుడు, ఆరాధనకు యోగ్యుడు క్రీస్తే అని అన్నారు.



## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేయూత

**కేశంపేట డిసెంబర్ 25 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని భోధునం పల్లి గ్రామానికి చెందిన దయ్యాల సునీత ఇంట్లో గత వారం రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంట్లోని నిత్యావసర వస్తువులు, సరుకులు కాలి బూడిద అయ్యాయి. సునీతది నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మాజీ వార్డు సభ్యులు ఎదిరే నాగేశ్వర్ 4000 వేల రూపాయలను, మాజీ సర్పంచ్ ఎదిరే కలమ్మ వెంకటయ్య 1000 రూపాయలు డబ్బులతో పాటు నిత్యవసర సర్కులైన బియ్యాన్ని వంట సామాగ్రిని తమ వంతు సహాయంగా బాధితురాలికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తుల బాల కృష్ణయ్య గౌడ్, వెంకటాపురం నరసింహ, అంజయ్యగౌడ్, పిచ్చకుంట్ల వెంకటయ్య , పిచ్చకుంట్ల నరసింహ, తుర్రహరేందర్ , ఎదిరె అయిలయ్య , దోమ పెద్ద యాదయ్య, పిప్పళ్ళ శ్రీను , ఏదిరే మల్లయ్య , ఏదిరే వెంకటేష్, మెల్ గిరి యాదయ్య, దయ్యాల యాదయ్య, బైగడ్డ మహేష్, ఏదిరే శ్రీకాంత్, కుమ్మరి మహేష్, మెంట శ్రీను, తుడుం మల్లేష్, రాములు, తుడుం మధుకర్, తుడుం లింగయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గొప్ప రాజ నీతజ్ఞుడు అటల్ బిహారీ వాజ్‌పేయి

### శ్రీవర్ధన్ రెడ్డి, బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** గొప్ప రాజ నీతజ్ఞుడు, దార్శనికుడు, రచయిత, కవి, భరతమాత ముద్దుబిడ్డ, భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణ మఖ్య కూడలిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి దేశంకోసం తన జీవితాన్ని త్యజించిన ధృవతార, యుగ పురుషుడని, గొప్ప రాజనీతజ్ఞుడని కొనియాడారు. ఎన్నో ఆటంకాలు ఎదురైనా జన సంఘ్ నుండి కూడా వాజ్‌పేయి క్రమశిక్షణ, నిబద్ధతతో సిద్ధాంతం కోసం నిలబడి, సిద్ధాంతం కోసం పనిచేస్తూ ఎప్పటికైనా ఈ సిద్ధాంతమే విజయం సాధిస్తుందనే నమ్మకంతో పోరాటం చేసిన పటిమ గల నాయకుడని అన్నారు. దేశంలో రెండు ఎంపీల నుండి ప్రారంభమై నేడు దేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ విస్తరించిందంటే ఆనాడే వాజ్‌పేయి వేసిన మార్గమే ముఖ్య కారణమని అన్నారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడంలో వాజ్‌పేయి కీలక పాత్ర పోషించారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాజ్‌పేయి ఆశయాలను అనుసరిస్తూ దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. అదేవిధంగా అందె బాబయ్య మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహాజీ వాజ్‌పేయి దేశ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన వేసిన మార్గంలో నేటి యువతరం నడుచుకోవాలని, దేశ అభివృద్ధిలో అందరు కీలకపాత్ర పోషించాలన్నారు. అనంతరం అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్చలం రాము, బాల్‌రెడ్డి, గజ్జల ప్రవీణ్, జె.నర్సింహ్మా, మోహన్‌సింగ్, కుడుముల బాల్‌రాజ్, కాసోజు శివ, సుధాకరప్ప, రవి నాయక్, గుంత సత్యం, శ్యాంసుందర్, మహేష్, గట్టోజు విజయ్, నరేందర్ రెడ్డి, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి



శేరిగూడలోవాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ బిజెపి నాయకులు

**ఆదిభట్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగూడ గ్రామంలో భారత దేశ మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ గారు విచ్చేయడం జరిగింది. అనంత రం వాజ్పేయి గారి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి శేరిగూడ బిజెపి నాయకులు బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, పొట్టి రాములు,లింగం శ్రీకాంత్, రావుల కృష్ణ, గొట్టం శ్రీశైలం, ముదిగొండ వెంకటేష్, చంద్రశేఖర్, క్యామ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

### దౌల్తాబాద్‌లో..

**దౌల్తాబాద్,డిసెంబర్ 25,ప్రభాతవార్త:** భారత మాజీప్రధాని వాజ్‌పే యి దేశానికి అందించిన సేవలు ఆదర్శనీయమని మండల బీజేపీ నా యకులు అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో బుధవారంరోజు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాలులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణి చెశారు. ఈకార్య క్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు సతీష్,బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కుంద్రు నర్సిములు, బీజేపీ నాయకులు అశోక్, బుగ్గప్ప, మోహన్‌రెడ్డి, వెంకటేష్, కృష్ణ, అంజన్‌కుమార్, హన్మంతు, ప్రవీణ్, శేకర్, నరేష్ ఆయాగ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాడ్గులలో..

**మాడ్గుల, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్ పెయి శతజయంతి వేడుకలను మాడ్గుల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పెయి భారతదేశానికి అందించే సేవల్ని కొనియాడారు.

భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. అనంతరం పాత బ్రాహ్మణపల్లి లో వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లకాసుల పెద్దయ్య యాదవ్ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు తుమ్మేటి వెంకటరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రఘుపతి గౌడ్, కాటం గౌడ్, మెట్టు శ్రీను, ఆర్ జంగయ్యయాదవ్, జగన్మోహన్ గుప్తా పాల్గొనడం తదితరులు పాల్గొన్నారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 25,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో బుదవారం భారత ధేవ మాజి ప్రధాని అటల్ బిహార్ వాజపేయి జయంతి కార్యక్రమాలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయ న చిత్రపటానికి పూల మాళలు వేసి నివా ళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, జిల్లా ఉపాధ్యాక్షుడు కమ్మరి భూపాచారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోనేరు శ్రీనివాస్, మాజి సర్పంచ్ గూడ వెంకటస్వామి, మాజి ఉప సర్పంచ్ అనిల్‌కుమార్, రాజు, రామ్ లక్ష్మణ్, హరీష్ పటేల్, బాలజి, చంద్రమౌళి. అంజి, స్వామి, అంజనే యులు, దత్తు, సుధాకర్ చారి, సింహాద్రి పాల్గొన్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయమని బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు లంబడి కిరణ్‌కుమార్ అన్నారు. వాజ్‌పేయి



పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు.

100వ జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం నాయకుడు కూతురు మహేందర్, నాయకులు కడుమూరి వితలయ్య, మహేందర్, రాజీవ్‌రెడ్డి, రవిగౌడ్, మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

### బొంరాస్‌పేట్‌లో..

**బొంరాస్‌పేట్,డిసెంబర్25,ప్రభాతవార్త :** భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను బిజెపి పార్టీ నాయకులు రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బాబయ్యనాయుడు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. బిజెపి జిల్లా,తాలుక నాయకులు ముకుంద, నాగురావు, మహేం దర్‌గౌడ్, జగదీష్, ఓబిసి అధ్యక్షులు శ్రీనివాస్, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు రాజునాయక్ పాల్గొన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్,డిసెంబర్25ప్రభాతవార్త**


మాజీ ప్రదాని అటల్‌బిహరి వాజ్‌పాయి జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం వాజ్‌పాయి జన్మదినాన్ని పురస్కరించుకొని కొడంగల్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ నేతలు పున్నంచంద్ లాహోటీ, ఆర్.మోహన్ రావు,బస్వరాజ్,గోపాల్ కిషన్‌రావు,మురళీధర్‌రెడ్డి లు మాజీ ప్రధాని వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.టెక్నాలజీని సామాన్య ప్రజలకు చేరువ చేసిన ఘనత వాజ్‌పాయ్‌కే దక్కుతుందన్నారు.



వాజ్‌పేయి జయంతి వేడుకలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు



మాడుగులలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు



అటల్ బిహార్ వాజపేయి చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



అయ్యప్ప మహపడి పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**చౌడపూర్ డిసెంబర్ 25 ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో అయ్యప్ప స్వాములు నిర్వహించిన, అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాలు ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.. ప్రతీయేటా నిష్ట నియమాలతో అయ్యప్ప దీక్ష చేపడతామని, భక్తి భావంతో మానసిక శాంతి చేకూరుతుందని మాల ధారణ స్వాముల తెలిపారు. అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, అయ్యప్ప స్వాములు కృష్ణాజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ఉమ్మడి కులకచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్, మండల ఎస్టి సెల్ నాయకులు గోపాల్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మన్యం, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

### అయ్యప్ప నామస్మరలో చందన్‌వెళ్లి..



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

**షాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** అయ్యప్ప నామస్మరణతో చందన్‌వెల్లి గ్రామం మార్మోగింది. షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేవెళ్ల స్వామి గృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి మహాపడి పూజలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పిసరి సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, నాయకులు సుభాష్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాములు, శేఖర్, రవీందర్ నాయక్, వెంకట్‌రెడ్డి, రాఘవచారి, విట్టు పంతులు, గోపాల్, యాదయ్య, అనంతం, వెంకటయ్య, రాఘవేందర్, ఆయా గ్రామాల స్వాములు, గ్రామస్థులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా దుప్పట్ల పంపిణీ



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

**వికారాబాద్ రూరల్,డిసెంబర్ 25, ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి సందర్భంగా బుధవారం జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సౌజన్యంతో పట్టణంలోని ఆలంపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం బీజేపీ నాయకులు చేపట్టారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, వాజ్‌పాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశానికీ చేసిన సేవలను చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా ధార్మిక్ సెల్ ఇంచార్జ్, దిశా కమిటీ మెంబెర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్, జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు, సీనియర్ నాయకులు పాండుగౌడ్, వివేకానంద రెడ్డి, శివరాజ్, మాజీ ఎంపీటీసీ చరణ్‌రెడ్డి, నాయకులు తడ్కల మోహన్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైతు సమన్వయ సహకార సభ్యత్వాల సేకరణ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో మంగళవారం మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సహకార సంఘం సభ్యత్వా నమోదును చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వ్యవసాయదారులు రైతు సమన్వయ సహకార పొదుపు సంఘంలో సభ్యత్వం తీసుకోవడానికి రైతువేదిక భవనంలో సమావేశం నిర్వహించారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షులు మద్దుల సంజీవరెడ్డి, ఎస్.అంజనేయులు పాల్గొని మాట్లాడారు. రైతులు పంటలు పండించడం కోసం అప్పులు చేస్తారని సహకార సంఘంలో పొదుపు చేస్తే అవసరానికి ఆర్థికంగా సహకారం ఉంటుందన్నారు. నాబార్డ్ ద్వారా రైతులకు పరపతి సహాయం తక్కువ వడ్డీకే అందుతుందని, పొదుపు సంఘంలో రైతులు సభ్యత్వాలు తీసుకోవాలని సూచించారు. మాజీ ఎంపిటిసి గట్టగల్ల రవి, సంఘం అధ్యక్షులు కంట్లం గౌరీశంకర్, ఉపాధ్యక్షులు కె.ప్రభాకర్‌చారి, వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షులు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## మున్నూర్ కాపు సంఘం తాలూకా నూతన కమిటీ ఎన్నిక

**కొడంగల్,డిసెంబర్ 25ప్రభాతవార్త** మున్నూర్ కాపు తాలూకా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం తాలూకా అధ్యక్షులుగా బాకారం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శిగా బాకారం మల్లయ్య, కోషాధికారిగా కానుకుర్తి నర్సి రెడ్డి,ఉపాధ్యక్షులుగా కానుకుర్తి రమేష్,అర్గె ఓంప్రకాష్,గంగపోళ్ళ శ్రీనివాస్‌రెడ్డి,ఈజీ పురం వెంకటయ్యలతో పాటు కార్యదర్శులుగా కన్నపం శ్రీనివాస్‌రెడ్డి,బొంకూర్ కృష్ణ, తూము వెంకటయ్య,మీడియా ఇంచార్జులుగా అర్గె అనంత ప్రసాద్,బొంకూర్ నరేష్,మాసుల శశిధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మంబాపూర్‌లో క్రిస్‌మస్ వేడుకలలో పాల్గొన్న నాయకులు



చిట్టిగిద్దలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న పాస్టర్ భక్తులు



కొడంగల్ మండలంలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పామెన భీంభరత్

# కారణజన్ముడు యేసు ప్రభు : ఎమ్మెల్యే శంకర్

**పెద్దేముల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** లోక రక్షకుడు యేసుక్రిస్తు అందరికి ప్రభువని కాంగ్రెస్ యువనాయకుడు రుద్రారం పి.మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ మెథడిస్టు చర్చిలో నిర్వహించిన క్రిస్‌మస్ వేడుకలలో కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మా



క్రిస్మస్ వేడుకలలో పాల్గోన్న నాయకులు

నవజాతీ కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటుప్రతి యేటా చేసుకునే క్రిస్‌మస్ పండుగ సద్భావనకు చిహ్నామని అన్నారు. క్రిస్‌మస్ క్రైస్తవులకు ఎంతో పవిత్రమైన రోజని, యేసుక్రిస్తు జన్మదినాన్నిపుర స్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా ఈ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. యేసుక్రిస్తు చూపిన మార్గములోనే ప్రతిఒక్కరునడవవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. చర్చి పాస్టర్ గృహనిర్మాణం కోసం పి.మహిపాల్‌రెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సహయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పి.ప్రకాశం, ఆర్,శ్రావన్, యండి మైపూస్, ప్రసాద్‌గౌడ్, ఆర్,నర్సిములు, చర్చి సంఘకాపరి బి.సంపత్‌కుమార్, చెక్క ఆనందం, చెక్క రాంచెంద్రయ్య, సి.బాలయ్య, సి.స్వామిదాసు, పినాగేందర్, కిరణ్, శ్రీనివాస్, జి,ఏసు, చెక్క అనంతయ్య, హెచ్.బోనయ్య, తదితరులు పాల్గొన్నారు.

### నవాబుపేటలో..

**నవాబుపేట డిసెంబర్ 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం క్రైస్తవులు ఏసు క్రిస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రార్థన మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. ప్రార్థన మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరిచారు. దీంతో గ్రామాల్లో ప్రత్యేక ఆకర్షనగా నిలిచాయి. పులుమామిడిలో గ్రామానికీ చెందిన రత్నమొల్ల రవీందర్‌రెడ్డి భక్తులకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### కొడంగల్ రూరల్‌లో..

**కొడంగల్ రూరల్ డిసెంబర్ 25,ప్రభాతవార్త** కోడంగల్ మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు కొడంగల్ మండలంలో ఉన్న చర్చిలను ముస్తాబు చేసి, విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించుకొని ప్రతి ఏటా డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు, క్రైస్తవులు క్రిస్మస్ పండుగ రోజున ఎంతో పవిత్రంగా జరుపుకున్నారు, మందిరంలో క్రిస్మస్ టీ తో పాటు వివిధ రకాల క్యాండిల్స్ పేపర్ పూలతో అలంకరించుకొని టపాసులు కాలుస్తూ,పండుగను ఘనంగా జరుపుకున్నారు, మండలంలోని అన్ని గ్రామా ల్లో చర్చిలు ముస్తాబు చేసుకొని మందిరంలో క్రిస్మస్ ట్రీ ని ఏర్పాటు చేసుకొని , కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు, కొడంగల్ టౌన్ లో ఉన్న మెథడిస్ట చర్చిలో కేక్ కట్ చేసుకుని ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు పిల్లలు పెద్దలు పాస్టర్ అందరు పాల్గొన్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** క్రిస్మస్ పండుగ సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలోని చర్చీలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. మండల కేంద్రంతో పాటు మరియాపూర్, హైతాబాద్, నాగర్‌గూడ, రేగడిదోస్వాడ, మాచన్‌పల్లి, అంతారం, బోడంపహాడ్, మన్మర్రి, మద్దూర్, సర్దార్‌నగర్ గ్రామాల్లోని చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుని స్వీట్లు పంచుకున్నారు. షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పీసరి సురేందర్‌రెడ్డి, పార్టీ మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్లు నర్సింలు, మంగలి చెన్నయ్య, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, తమ్మలి రవీందర్, నాయకులు వేణు, మాధవరెడ్డి, శ్రీరాంరెడ్డి, బందయ్య, సంతోష్‌రెడ్డి, అత్తర్ పాషా, బాలకృష్ణారెడ్డి, తొంట నర్సింలు, శివరాములు, రామస్వామి, గడ్డం చంద్రయ్య, బుచ్చయ్య, రమేష్, రాజు, అంబారెడ్డి, వెంకట్‌రెడ్డి, అన్వర్, జాకీర్, షరీఫ్ తదితరులు ఉన్నారు.



కొండాపూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థణలు చేస్తున్న క్రైస్తవులు



మహమ్మద్ ఎజాజ్ (అడ్డు)కు పుష్పగుచ్ఛం అందిస్తున్న క్రైస్తవ సోదరులు

### బొంరాస్‌పేటలో..

**బొంరాస్‌పేట్, డిసెంబర్25,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంగ్రేస్‌పార్టీ నాయకులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వమా నవాళికి ప్రేమ,కరుణను పంచిన యేసు క్రీస్తు పుట్టినరోజు క్రిస్మస్ పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల అధ్యక్షులు నర్సిములు గౌడ్, డైరెక్టర్ మల్లేషం,కాంగ్రేస్‌పార్టీ నాయకులు రాంరెడ్డి, వీరేశలింగం, కిష్టప్ప, బాల్‌రాజ్‌గౌడ్ పాల్గోన్నారు.

### ఘట్‌కేసర్‌లో...

**ఘట్‌కేసర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ సరిధిలో బుధవారం క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థణలు చేశారు. ఘట్‌కేసర్‌లో పట్టణంలోని గాస్పల్‌లోకల్, క్యాథలిక్, ఫిలదెల్ఫియా చర్చిలు, కొండాపూర్‌లోని హోరేబ్ ప్రార్ధణ మందిరం, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, అవుషాపూర్, అంకుశాపూర్, మర్రిపల్లి గూడ, లింగాపూర్ తదితర కాలనీల్లోని ప్రార్ధణ మందిరాలు కిటకిటలాడాయి. చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చిలో మతపెద్దలు ఏసుక్రీస్తు బోధనలను వినిపించారు. కొండాపూర్‌లోని హోరేబ్ ప్రార్ధణ మందిరంలో సంఘం పెద్దలు బండారి ఆనంద్‌తో పాటు రెవరెండ్ ఫాస్టర్ ఏసు క్రీస్తు ప్రవచనాలను వినిపించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ధారూరు మండలంలో..

**ధారూరు,డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగసమందర్, స్టేషన్ ధరూర్, మోమిన్ కలాన్ చర్చలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు బుధవా రం ఘనంగా నిర్వహించుకున్నారు. చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ క్రీస్తు నామాన్ని స్మరించారు. పాస్టర్లు క్రీస్తు జననం గురించి ప్రవచనాలను బోధించారు. ప్రజలంతా ఏసు చూపిన బాటలో పయణించి దేవుని దీవెనలు పొందాలని సూచించారు.



క్రిస్టియన్ చర్చిలో ప్రార్థన చేస్తున్న భక్తులు

### కొందుర్గు రూరల్‌లో..

**కొందుర్గు రూరల్ డిసెంబర్ 25: ప్రభాతవార్త :** ప్రపంచములో పాపలను రూపుమాపటానికి భూలోకములో జన్మించిన యేసుప్రభూ కారణజన్ముడు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకొని మండల కేంద్రములోని మెత్తడిస్ట్ ప్రార్థన మందిరములో జరుగుతున్న క్రీస్ మాస్ వేడుకల్లో అయన పాలుగోన్నా రు. అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ యేసు ప్రభు జన్మదినము సంద ర్భంగా అయన అందరికి శుభాకాం క్షలు తెలిపారు. ప్రభవును ఆదర్శనంగా తీసుకుని ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలి అన్నారు. క్రిస్టియన్ మత పెద్దలు , వివిధ పార్టీ ల నాయకులు తదితరులు పాలుగోన్నారు.



శామీర్‌పేటలోని చర్చిలో మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, మాజీ ఎంపిటిసి డి.సాయిబాబులు క్రిస్‌మస్ సందర్భంగ కేక్‌ను చేస్తున్న దృశ్యం

### పాత బ్రాహ్మణపల్లిలో ..

**మాడ్గుల, డిసెంబర్ 25,ప్రభాతవార్త :** క్రీస్తు జననం సర్వలోకానికి పర్వదినం డిసెంబర్ 25 క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా మాడ్గుల మండలం లోని పాత బ్రాహ్మణపల్లిలోని అగ్నిజ్వాల మినిస్ట్రీస్ వారు నిర్వహించిన కార్యక్రమం ఆటపాటలతో సందడిగా క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకున్నారు పాస్టర్ జోఫీ బ్రదర్ క్రీస్తుశక పురుషుడని క్రీస్తు మార్గాలు ప్రతి ఒక్కరూ అనుసరిస్తే పగ ద్వేషాలు ఉండవు అని క్రీస్తు మార్గం ప్రేమ మార్గమని ప్రేమతోనే ప్రజలందరినీ చూడాలని స్ఫూర్తిదాయకమైన మంచి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమమునికి ముఖ్యఅతిథిగా ఇర్విన్ డాక్టర్ రఘు రాం నాయక్ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించారు.

### శామీర్‌పేట ఉమ్మడి మండలంలో..

**శామీర్‌పేట, డిసెంబరు 25, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలో క్రిస్‌మస్ వేడుకలు బుదవారం ఘనంగ జరిగాయి. శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల్లో క్రిస్‌మస్ సందర్భంగ వివిధ చర్చిల్లో క్రైస్తవ సోదరులు, సోదరిమణులు కేక్‌లను కట్ చేసుకుని పండుగను ఘనంగ జరుపుకున్నారు. శామీర్‌పేటలోని చర్చిలో జరిగిఇ క్రిస్‌మస్ వేడుకల్లో



క్రీస్తు జననం గురించి ప్రవచనాలు బోధిస్తున్న దృశ్యం

గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, మాజీ ఎంపిటిసి డి.సాయిబాబులు పాల్గొని క్రిస్‌మస్ సందర్భంగ కేక్‌ను కట్ చేసి క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోనూ వివిధ గ్రామాల్లో, వివిధ వార్డుల్లో ఉన్న చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేకంగ కేక్‌లను కట్ చేసి క్రిస్‌మస్ పండుగను ఘనంగ జరుపుకున్నారు.

### శత్రువులను క్షమించమని కోరిన గొప్పతనం క్రీస్తుది
### బీఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ ఎజాజ్

**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** శిలువతో యేసు క్రీస్తు జీవితం దాదాపుగా ముగిసినప్పుడు, బాధ తీవ్రంగా ఉన్నా, శిలువను వీక్షిస్తున్న తల్లి కోసం లేదా శిష్యుల కోసం ప్రార్థన చేయలేదని, శిలువతో ఆయన మరణం ద్వారా భవిష్యత్తు ప్రణాళికతో నిర్మించబడే సంఘం కోసం ప్రార్ధన చేయలేదని, ఆవేదనకు బదులుగా, శత్రువుల కోసం ప్రార్థించాడని, ఆయన హింసకు కారణమైన వాళ్లు కఠినంగా శిక్షించాలని కాదు వారిని క్షమించమని వేడుకున్నాడని అంతటి గొప్ప ప్రభువు యేసుక్రీస్తు అని షాద్‌నగర్ పట్టణ బీఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ ఎజాజన (అడ్డు) అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని కర్మేల్ క్రైస్తవ సోదరులకు పండగ విందును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి



పాత బ్రాహ్మణపల్లిలో అంబరానంటిన క్రిస్మస్ సంబరాల దృశ్యం

మహమ్మద్ ఎజాజ్ మాట్లాడుతూ శత్రువుల కోసం ప్రార్థించే క్రీస్తు ప్రేమలోని గొప్పతనం గురించి మనం నేర్చుకోవాలని అన్నారు. ఈ ప్రేమ ఎటువంటి శత్రువులనైనా మిత్రులుగా మార్చేయగలదని, ఇదే ఆ శిలువ గొప్పతనం అన్నారు. పుట్టుక చావుల మధ్య ఉండేదే జీవితం అని ఆ జీవితాన్ని సార్థకం చేసుకోవాలంటే యేసుక్రీస్తు లాంటి వారి బోధనలను తూచా తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. యేసుక్రీస్తు ఈ సమాజానికి షరతులు లేని ప్రేమను నేర్పించాడన్నారు. వీలైతే తోటి వారిని సాధ్యమైనంత ప్రేమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్, కొత్తూరు నాయకులు సత్యం, ఫరీద్, రాజు గౌడ్, బాలాజీ, బళ్లు, చెట్ల భారతమ్మ, పాండు, మహబూబ్, మల్లేష్, అజహర్, దేవేందర్, రహమత్ అలీ, రఫిక్, వినోద్, సాదిక్, అల్తాఫ్, పర్వేజ్, షారు, హాసన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## హృదయశుద్ధి కలవారు ధన్యులు
### షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** సమాజంలో హృదయ శుద్ధి గలవారు ధన్యులని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. క్రిస్మస్ పండగ వేడుకల సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలోగల ఎంబి చర్చ్‌లో జరిగిన క్రైస్తవుల పండగ వేడుకకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ నేత కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు.

## మనసున్న మారాజు నందారం అశోక్ యాదవ్
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** ఎంతో మంది కోటీశ్వరులు, ధనవంతులు ఉన్నారు.. కానీ సామాజిక సేవల కోసం డబ్బులు వెచ్చిం చాలంటే పిసినారితనంతో ఉంటారని.. కానీ అలాంటి వారికి భిన్నంగా వయసులో చిన్నవాడైనా అందరికీ ఆదర్శంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న నందారం అశోక్ యాదవ్ మనసున్న మారాజు అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా ప్రశంసించారు. ఇటీవల కాలంలో నియోజకవర్గంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల తో అలరిస్తున్న షాద్‌నగర్ పట్టణం చటాన్‌పల్లి బీఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం కోసం స్థానిక ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా రూ.10 లక్షల చెక్కును అందజేయడం విశేషం.





మాజీ ఎమ్మెల్యే అంజయ్యకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

## ఘనంగా అయ్యప్ప పూజ
### ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆనంద్ కాలనీలో నమస్తే తెలంగాణ విలేకరి లక్కాకుల కిరణ్ నివాసంలో అయ్యప్ప పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్ నందీశ్వర్, కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. నాయకులు అశోక్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాసుల ఈశ్వర్‌గౌడ్‌కు పితృవియోగం

**శామీర్‌పేట, డిసెంబరు 25, ప్రభాతవార్త**

బిజెపి సీనియర్ నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్‌కు పితృవియోగం జరగటంతో బిజెపి రాష్ట్ర నాయకులు రామిడి హన్మంత్‌రెడ్డి పరామర్శిం చారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని బిజెపి సీనియర్ నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్ నివాసాన్ని రాష్ట్ర బిజెపి నాయకులు రామిడి హన్మంత్‌రెడ్డి సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. బిజెపి నాయకులు ఈశ్వర్‌గౌడ్ తండ్రి మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. ఆయనతో పాటు బిజెపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ యువ నాయకుడు అఖిల్

## యేసులో ఉన్న కరుణ, ప్రేమలకు కృతజ్ఞతగా పండగ
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 25 (ప్రభాతవార్త) :** క్రైస్తవులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే పండగ క్రిస్టమస్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం క్రిస్టమస్ పండగను పురస్కరించుకొని కేశంపేట మండలం పాటిగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు అఖిల్ ఎమ్మెల్యే శంకర్ ను ప్రత్యేకంగా కలుసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రేమ, క్షమాగుణం, కరుణ, ఏసు బోధనలతో క్రైస్తవులు పండగ జరుపుకుంటారని అన్నారు. క్రైస్తవ మతాన్ని అనుసరించే వారందరికీ అత్యంత ప్రాముఖ్యం కలిగిన పండగ క్రిస్మస్ అని, అందరినీ కలిపి బంధాలను బలోపేతం చేస్తుందని, ఏసుక్రీస్తులో ఉన్న ప్రేమ, సంతోషానికి కృతజ్ఞత తెలిపే అవకాశాన్ని ఇస్తుందని అన్నారు. అనంతరం యువ నాయకుడు అఖిల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువత శంకరన్న వెంటనే నిత్యం ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, లింగారెడ్డిగూడం అశోక్, భగవాన్‌దాస్, నందిగామ శంకర్, జర్నలిస్టులు కేపీ, శ్రీశైలం, దన్నారం రమేష్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.